క్లుప్తంగా

యూజీసీ నెట్‌లో ప్రతిభ

మఠంపల్లి: మండలంలోని హనుమంతులగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి నారయ్య కుమారుడు కొత్తపల్లి ప్రభాకర్ యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ (యూజీసీ) వెలువరించిన నేషనల్ ఎలిజిబిలిటి టెస్ట్ (నెట్)లో ఎకనామిక్స్ విభాగంలో 80 శాతం మార్కులు సాధించి పీహెచ్‌డీలో ప్రవేశానికి అర్హత పొందాడు. ఈయన ప్రస్తుతం పెద్దవూరలోని గురుకుల కళాశాలలో గెస్టు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. నెట్‌లో ప్రతిభ కనబర్చిన ప్రభాకర్‌ను స్థానికులు, గురుకుల సిబ్బంది అభినందించి సన్మానించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకాలు, విశేష అలంకరణ, తీర్థప్రసాదాల వితరణ నిర్వహించారు. ఆలయ మేనేజర్ కొండారెడ్డి, చైర్మన్ శంభిరెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, భక్తులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న జానకిరెడ్డి

మునగాల : మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామానికి చెందిన గని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ కబడ్డీ పోటీలను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఉప్పుల జానకిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గని యూత్ సభ్యులు, సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, పసుపులేటి గోపి, కబడ్డీ సీనియర్ క్రీడాకారులు డా.బాబు, సాలె రవి పాల్గొన్నారు.

గురప్ప ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న యాదవ సంఘం సభ్యులు

మునగాల : మండలంలోని తాడువాయి శివారులో చేపట్టిన గురప్పస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం మండల కేంద్రానికి చెందిన శ్రీమురళీకృష్ణ యాదవ సంఘం సభ్యులు రూ.1.11,116 నగదు విరాళాన్ని నిర్మాణ కమిటీ బాధ్యుడు, మాజీ సర్పంచ్ సంజీవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జంగిలి గోపియాదవ్, లేళల లింగయ్యయాదవ్, గడ్డం లింగయ్యయాదవ్, దాసరి వెంకన్న, గడ్డం అశోక్, గడ్డం విజయ్, గడ్డం వినోద్, ముంత కృష్ణ, కోడె శ్రీను, గడ్డం గుర్వయ్య, దాసరి గోపి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుల నియామకం

నడిగూడెం : ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన మొరిశెట్టి వెంకటరమణారావు, బృందావనపురం గ్రామానికి చెందిన రేపాల పురుషోత్తం నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు వారికి నియామకపత్రాలు ఆందజేశారు. ఈ సందర్భంగా నడిగూడెం మండల అధ్యక్షుడు నూనె నాగన్న, సీనియర్ నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

క్షయ వ్యాధిపై అవగాహన

మఠంపల్లి : సమాజంలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ మెడికల్ ఆఫీసర్ కె. శ్రీలక్ష్మి కోరారు. సోమవారం స్థానిక పరిశ్రమ కాలనీలో కార్మికులు, ఉద్యోగులకు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు వి.సుబ్రహ్మణ్యం, ఏవీపీ మైన్స్ హేమంత్‌కుమార్, తూడి వెంకటరెడ్డి, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మునగాల : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని కోదాడ షీటీమ్ ఏఎస్ఐ కృష్ణమూర్తి కోరారు. సోమవారం మునగాల మండలంలోని ఆకుపాముల శివారులో గల మాంటిస్సోరి పాఠశాలలో సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లీమారోస్, షీటీమ్ మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీధికుక్కల దాడిలో విద్యార్థులకు గాయాలు

నడిగూడెం: మండలంలోని రామాపురంలో సోమవారం వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు పాఠశాలకు వెళ్తుండగా దాడి చేసి గాయపర్చాయి. వీరిని చికిత్స కోసం కోదాడ ఆస్పత్రికి తరలించారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో కుక్కలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమయపాలన పాటించని కార్యదర్శులు!

- ప్రజలకు అందుబాటులో ఉండని పంచాయతీ కార్యదర్శులు
- మధ్యాహ్నమే ఇళ్లకు వెళ్లిపోతున్నారని ఆరోపిస్తున్న ప్రజలు

పాలకవీడు : మండలంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదు. మధ్యాహ్నం ఒంటి గంటకే పంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేసి వెళ్లిపోతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వరకు గ్రామాల్లోనే ఉండి ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ఇష్టమొచ్చిన సమయానికి రావడం, వెళ్లిపోవడం చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఒక పక్క ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు చూడక, మరో పక్క పంచాయతీ అధికారులు కూడా అందుబాటులో ఉండకపోవడంతో వివిధ పనుల నిమిత్తం జీపీలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పనుల కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.



పాలకవీడులో ఒంటి గంటకే గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి వెళ్లిన కార్యదర్శి

కార్యాలయాకు తాళాలు..

పాలకవీడు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలను సోమవారం మధ్యాహ్నం సాక్షి విజిట్ చేయగా అనేక గ్రామ పంచాయతీలకు తాళాలు వేసి ఉండడాన్ని గుర్తించారు. మూసీఒడ్డు సింగారం, యల్లాపురం, పాలకవీడు, బొత్తలపాలెం, అలింగాపురం, గుండ్లపహాడ్, జాన్‌పహాడ్, కల్మేట్‌తండా గ్రామపంచాయతీ కార్యాలయాలకు మధ్యాహ్న సమయంలో తాళాలు వేసి ఉన్నాయి.


కల్మేట్‌తండాలో..

కార్యదర్శులను ఫోన్‌లో సంప్రదించగా పొంతన లేని సమాధానం చెబుతుండడం గమనార్హం. ఇక కల్మేట్‌తండా గ్రామపంచాయతీకి వేసిన తాళం తీయక వారం రోజులు గడుస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయమై పాలకవీడు ఎంపీడీఓ లక్ష్మిని సంప్రదించగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించకున్న, సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కళా రంగాన్ని కాపాడటం అందరి బాధ్యత


సమావేశంలో మాట్లాడుతున్న కోతి సంపత్ రెడ్డి

హుజూర్‌నగర్ : కళా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం హుజూర్‌నగర్‌లో స్పందన కళా మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల పోటీలు సోమవారం ముగిసాయి. పాటల పోటీల్లో ఇరు రాష్ట్రాల నుంచి 90 మంది గాయకులు పాల్గొన్నారు. మొదటి బహుమతిని కె.ఎమ్ నాయుడు (వైజాగ్), రెండవ బహుమతిని జి.రాజ్‌కుమార్ (చిలకలూరిపేట), మూడవ బహుమతిని రాజు (తణుకు), నాల్గవ బహుమతిని చేబ్రోలు శ్రీనివాసచారి (నాగర్జున సాగర్), ఐదవ బహుమతిని ఎమ్ మాధవి (విజయవాడ) గెలుచుకున్నారు. ఐదుగురికి జ్యూరీ, 10 మందికి కన్సోలేషన్ బహుమతులతో పాటు 12 ప్రత్యేక బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు మండలి అధ్యక్షుడు కొట్టు బాబు, ప్రధాన కార్యదర్శి ధూళిపాల రామకృష్ణ, ప్రచార కార్యదర్శి ధర్మారి వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో మండలి గౌరవ అధ్యక్షుడు జి.రామయ్య, మాజీ ఎంపీపీ జి.శ్రీనివాస్, పి.గణేష్, కె.మల్లికార్జున్, కళాకారులు పుల్లయ్య, చలీనమ్మ, రామకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు, సీతయ్య, సైదులు, శ్రీను, లింగయ్య, శ్రీనివాస్, గోపాలం కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

చిలుకూరు : ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై కోదాడ సబ్ డివిజన్ పోలీసులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో సీఐలు రజితారెడ్డి, చరమందరాజు, రాము, రామకృష్ణారెడ్డి, చిలుకూరు ఎస్ఐ సురబి రంబాబుగౌడ్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సోమప్ప ఆలయంలో ధ్వజారోహణం

నేరేడుచర్ల : మండలంలోని బురుగుల తండా వద్ద గల సోమప్ప సోమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ ధ్వజారోహణం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాద వినియోగం, రుద్రహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ లోడంగి లక్ష్మయ్య, డైరెక్టర్లు పెండెం సైదులు, పగిడిమర్రి సోములు, మాలోతు బాలామణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, నాయకులు నర్సింహారావు, రహీం, ప్రవీణ్, అజయ్, కృష్ణారావు, సైదులు, అబ్బాస్, వెంకయ్య తదితరులు ఉన్నారు.


సోమప్ప ఆలయంలో ధ్వజారోహణం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్

నాణ్యమైన ఆహార ఉత్పత్తులతోనే ఆరోగ్యం


రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

మోతె: నాణ్యమైన ఆహార ఉత్పత్తులతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సికింద్రాబాద్‌లోని లయోలా అకాడమీకి చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు అన్నారు. మోతె మండల కేంద్రంలో నాణ్యమైన ఆహార ఉత్పత్తులపై సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థునులు పంచగవ్యంలో ఆవు పాలు, ఆవు నెయ్యి,ఆవు పెరుగు, ఆవు మూత్రం, ఆవు పేడ మిశ్రమపై రైతులకు వివరించారు. అకర్బన వ్యవసాయం నుంచి సేంద్రియ వ్యవసాయ పద్ధతులకు మారినప్పుడు పంట ఉత్పత్తి పెరగడంతో పాటు పండ్లు, కూరగాయలు, ధాన్యం సెల్ఫ్‌లైప్ రుచిని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అశ్రిత, ప్రియాంక, వినిత, నందిని, శ్రీనిధి, గాయిత్రి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్య బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, స్వామి, మూర్తి, పతాంజలి, దుర్గా, పూర్వ విద్యార్థులు జానీపాషా, కోటేశ్వరరావు, కనకారావు, నాగరాజు, వెంకటచారి, నాగుల్‌మీరా, కమలాకర్, రాజ్యలక్ష్మి, సఫియాబేగం, సుధ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణపై అధ్యయనం



నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశీలనకు వెళ్తున్న విద్యార్థులు

చిలుకూరు : పీఎంశ్రీ పథకానికి ఎంపికైన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలల మధ్య భాగస్వామ్యం- సమన్వయం- పునర్వ్యవస్థీకరణ వ్యూహంలో భాగంగా పాఠశాల కోఆర్డినేటర్, సైన్స్ ఉపాధ్యాయుడు కైలాసం ఏడుకొండలుతో కలిసి సోమవారం మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, పాఠశాలలో వసతులు కల్పన, ఉపాధ్యాయులు బోధన విధానం, సైన్స్ ప్రయోగశాల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు, వ్యాయామ విద్య, పాఠశాల పరిశుభ్రత, తదితర అంశాలపై అధ్యయనం చేశారు. నివేదికను ఫొటోలతో పీఎంశ్రీ యాప్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ హెచ్‌ఎం గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : నిత్యం ధ్యానం చేస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ధ్యాన నిపుణులు డి.సుబ్బారావు, డి.విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధ్యానంపై 41 రోజుల పాటు శిక్షణ కొనసాగుతోంది. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నం, స్థానికులు పాల్గొన్నారు.

టోల్ గేటును ఎత్తివేయాలి

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన టోల్ గేటును తక్షణమే ఎత్తివేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ ప్రధాన రహదారి కోదాడ నుంచి చిల్లేపల్లి వద్ద ఏర్పాట్లు చేసిన టోల్ గేటు వరకు 38 కిలో మీటర్లు మాత్రమే ఉందని, నిబంధనల ప్రకారం హైవే నుంచి టోల్ గేటుకు 60 కిలో మీటర్ల దూరం ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు అమరారపు పున్నయ్య, చిలకరాజు శ్రీను, వెంకట్, జి.శ్రీను, జానకిరాములు, బాష ఉన్నారు.

ఉస్తెల సీతారాంరెడ్డి మృతి తీరని లోటు


సీతారాంరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : సీపీఐ సీనియర్ కార్యకర్త ఉస్తెల సీతారాంరెడ్డి మృతి సీపీఐకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రాత్రి ఉస్తెల సీతారాంరెడ్డి మృతి చెందారు. సోమవారం చింతలపాలెంలో ఆయన మృతదేహాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. కాగా, సీతారాంరెడ్డి పార్థీవదేహాన్ని మెడికల్ కాలేజీకి అందజేశారు. కార్యక్రమంలో భార్య అనసూర్యమ్మ, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, సీపీఐ జిల్లా, మండల నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, చింతిరాల రవి, అబ్దుల్ బాషా, జియాలుద్దీన్, సుధాకర్ రెడ్డి, వెంకటరెడ్డి, చిన్న కొండారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వం ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న కోరారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్ధారణపై నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 75 మంది నుంచి తెమడ నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్.హరినాథ్, సూపర్ వైజర్లు కృష్ణమూర్తి, వెంకటనర్సమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ పిడమర్తి సైదులు, మహేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో లాభాలు

గరిడేపల్లి : ప్రధాని నరేంద్రమోదీ రైతులకు పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన కార్యక్రమాన్ని వర్చువల్‌గా సోమవారం మండలంలోని గడ్డిపల్లిలోని శ్రీఅరబిందో కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తలు, అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌చార్జ్ నరేష్ మాట్లాడుతూ.. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా వరితో పాటు కూరగాయలు, పండ్ల తోటలు, పెరటి కోళ్లు, పశువులు, చేపలు పెంపకం ద్వారా అధిక లాభాలు పొందచ్చని తెలిపారు. ఈ క్యాక్రమంలో కేవీకే ఇన్‌చార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేష్, కిరణ్, నరేష్, వెంకటేశ్వర్లు, సోమేశ్వరరావు, నరసింహారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

నడిగూడెం : వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాధికారి బాజా ఉపేందర్‌రావు కోరారు. సోమవారం నడిగూడెంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎఫ్ఎల్ఎన్, ఏపీపీ సీ వర్క్, తదితర అంశాలపై ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, బండారు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దు

- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్


మునగాల : తాడువాయిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న గౌతమ్

మునగాల: ఇందిరమ్మ లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సూచించారు. మునగాల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం పైలట్ గ్రామంగా ఎంపికైన తాడువాయిలో ఇళ్ల నిర్మాణ పనులను సోమవారం ఆయన కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం స్థానిక పల్లెదవాఖానాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. తాడువాయిలో 108మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా మహిళలనే ఎంపిక చేసినట్లు చెప్పారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తర్వాత రూ.లక్ష, గోడలు పూర్తయిన తర్వాత రూ.లక్ష, స్లాబ్ లెవల్ తర్వాత రూ.రెండులక్షలు, ఇంటినిర్మాణం పూర్తయిన తర్వాత రూ. లక్ష నేరుగా లబ్ధిదారురాలి ఖాతాలో జమచేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధర్మారెడ్డి, ఏఈ మూర్తి, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీఓ దార శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రామునాయక్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

నడిగూడెం : మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ గౌతమ్ అధికారులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం

మునగాల : మహాశివరాత్రి సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కల్యాణ మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హనుమాన్ పతాక ఆవిష్కరణను రిటైర్డ్ టీచర్ పాశం భద్రాచలం ఆవిష్కరించగా, రిటైర్డ్ టీచర్ దేవరం వెంకటరెడ్డి జ్యోతిప్రజ్వలన చేశారు. 26వ తేదీన రాత్రి 9.30 గంటలకు శ్రీజగత్ జనని గోవిందమాంబ, పరమ పవిత్రమూర్తి శ్రీవిరాట్ పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి తెలిపారు. 27న మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ, ప్రధాన అర్చకులు బాణాల లక్ష్మణాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు అనంతోజు సుభాష్‌చంద్రబోస్, ముత్యాల కృష్ణ, వెలది వెంకటప్పాచారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎలక ప్రతాపరెడ్డి, ముత్యాల మంగమ్మ, సంధ్య, గోవిందమ్మ, సుజాత పాల్గొన్నారు.


హనుమాన్ పతాకం ఆవిష్కరిస్తున్న భద్రాచలం

బూరుగడ్డలో బహుళ ఏకాదశి పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో బహుళ ఏకాదశి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, సహస్రనామ ఫల పుష్పార్చన, మంగళశాసనం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, శ్రీగోదాదేవికి పూజలు, అష్టోత్తర శతనామావళి, అలంకరణ, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. దాతలు హైదరాబాద్‌కు చెందిన కంకిపాటి శ్రీనివాసరావు- నాగమణి, ఫణికుమార్- సుధామాధురి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్, ప్రసాద్, అంజయ్య, నర్సింహారావు, హనుమంతు, కవిత, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న భక్తులు

నేటి నుంచి మహాశివరాత్రి వేడుకలు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని తొగర్రాయిలో కాకతీయ రాజుల కాలం నాటి ప్రాచీన దేవాలయమైన భ్రమరాంభిక సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం నుంచి మార్చి 1 వరకు మహాశివరాత్రి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ యాదా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆలయంలో వేడుకల కరపత్రాన్ని నిర్వాహకులు ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా రుద్రాభిషేకం, రుద్రహోమము, కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, అర్చకుడు రెంటాల పుల్లేశ్వరశర్మ, మునగ మధు, అమరబోయిన ఎర్రయ్య, నాగరాజు, యాదగిరి, గోపి, రమేష్, తదితరులు ఉన్నారు. ల


కరపత్రం ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సంక్షిప్త సమాచారం

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెంలో సోమవారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల కమిటీ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిల్లేపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా షేక్ అబ్దుల్‌కలామ్, రావెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గోవింద నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండవ సైదులు, కోశాధికారిగా ముద్దరబోయిన శ్రీకాంత్, కార్యదర్శిగా షేక్ జానీపాషాను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాలె సామియేలు, గడ్డం చంద్రారెడ్డి, ఓరుగంటి రవి, రెణబోతు వీరారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రమేష్

నడిగూడెం : మండలంలోని రత్నవరంలో సోమవారం యూత్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అమరబోయిన రమేష్, ఉపాధ్యక్షుడిగా రామిని నర్సిరెడ్డి, కార్యదర్శిగా బూసరాజు కార్తీక్, సహాయ కార్యదర్శిగా పప్పుల అశోక్, కోశాధికారిగా కుంచం నాగేంద్రబాబును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహీందర్, మండల ఉపాధ్యక్షుడు పగిళ్ల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమగాని రవి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

కోదాడ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ కోరారు. సోమవారం కోదాడలోని సీఐటీయూ కార్యాలయంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన వేతనంపై చర్చించి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, టైలర్స్ యాజమాన్యం షేక్. చాద్‌పాషా, సూర్యం, నాగచారి, పురుషోత్తం, యూనియన్ నాయకులు షేక్ జానీ, నాగయ్య, పాషా, మస్తాన్, వీరారెడ్డి, పుల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులను చిన్ననాటి నుంచే క్రీడల్లో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండొచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులకు పలు క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలి

హుజూర్‌నగర్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం హుజూర్‌నగర్‌లోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, రుక్మారావు, హరీష్, రవి, గోపి, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

హుజూర్‌నగర్ రూరల్: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం హుజూర్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామ శివారులోని వేములూరు వాగు నుంచి అమరవరం గ్రామం వైపు మూడుట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారు. ఈ క్రమంలో పెట్రోలింగ్ చేస్తున్న బ్లూకోట్ సిబ్బంది పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక తరలిస్తున్న డ్రైవర్లు బొడ్డు వెంకటేశ్వర్లు, గుగులోతు సైదులు, గొల్లగోపు శ్రీను, ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వైభవంగా లింగమంతులస్వామి జాతర

అనంతగిరి : మండలంలోని వాయిలసింగారంలో లింగమంతులస్వామి జాతర సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వరరావు, బుర్ర పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, సైదులు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల శ్రీ సురమాంబికా సమేత కంఠమహేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా నర్సింగ్ సైదులు, ఉపాధ్యక్షుడిగా పెండెం రామయ్య, ప్రధాన కార్యదర్శిగా గుడుపూరి గోపయ్య, కార్యదర్శిగా గుండు సైదులు, కోశాధికారిగా నర్సింగ్ వెంకన్న ఎన్నికయ్యారు.